بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحْمَدُهٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِهِ الْکَرِیْمِ وَعَلٰی عَبْدِهِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 12.04.2019 (Telugu)**

## ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బద్రి అనుచరుల సద్గుణముల ఆసక్తికర ప్రస్తావన

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 12.04.2019 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

నేడు నేను ప్రస్తావించనున్న బద్రి అనుచరులలో మొదటి అనుచరుని పేరు హజ్రత్ హుసేన్ బిన్ హారిస్. వీరు బనీ ముత్తలిబ్ బిన్ అబ్దె మునాఫ్‌నకు చెందినవారు. వీరు తమ ఇద్దరు సోదరులు హజ్రత్ తుఫైల్, హజ్రత్ ఉబైదహ్‌తో కలిసి మదీనా వైపు ప్రస్థానము చేసిరి. ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ హుసేన్‌ను హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్‌నకు సోదరులుగా చేసిరి. హజ్రత్ హుసేన్ బదర్, ఉహద్ యుద్ధములతో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. వీరు హిజ్రి 32వ సం॥లో మృతి చెందిరి.

రెండవ అనుచరుని పేరు హజ్రత్ సఫ్వాన్ రజియల్లాహు తఆలా అన్హు. వీరి తండ్రి పేరు వహబ్ బిన్ రబీఅ. వీరు బనూ హారిస్ బిన్ ఫహ్ర్ తెగకు చెందినవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఫ్వాన్‌ను హజ్రత్ రాఫి బిన్ ముఅల్లాకు సోదరులుగా చేసిరి. వీరు బదర్ యుద్ధముతో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి.

మరో అనుచరుని పేరు హజ్రత్ ముబష్షిర్ బిన్ అబ్దుల్ మున్జిర్. వీరు ఔస్ తెగలోని బనూ అమ్ర్ బిన్ ఔఫ్ వర్గమునకు చెందినవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ముబష్షిర్ బిన్ అబ్దుల్ మున్జిర్‌ను హజ్రత్ ఆఖిల్ బిన్ అబూ బకీర్‌నకు సోదరులుగా చేసిరి. వీరు బదర్ యుద్ధములో పాల్గొని, ఇదే యుద్ధములో వీర మరణం పొందిరి. హజ్రత్ ముబష్షిర్ బిన్ అబ్దుల్ మున్జిర్ తమ ఇద్దరు సోదరులు హజ్రత్ అబూలుబాబ బిన్ అబ్దుల్ మున్జిర్, హజ్రత్ రఫాఅ బిన్ అబ్దుల్ మున్జిర్‌తో కలిసి బదర్ యుద్ధములో పాల్గొనిరి. బదర్ యుద్ధములో అమరులైరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హర్మాన్ ఇట్లు ఉల్లేఖించిరి. నేను ఉహద్ యుద్ధము కంటే ముందు స్వప్నములో ఇట్లు చూచితిని. హజ్రత్ ముబష్షిర్ బిన్ అబ్దుల్ మున్జిర్ నాతో ఇట్లనుచుండిరి. మీరు కొన్ని రోజులలో మావద్దకు వచ్చెదరు. మీరెక్కడున్నారని నేను అడిగితిని. నేను స్వర్గములో వున్నానని వారనిరి. మేము స్వర్గములో కోరిన చోట తింటాము, త్రాగుతాము. మీరు బదర్‌లో అమరులు కాలేదా? అని నేను వారినడిగితిని. అవునని వారనిరి. కాని నేను మరల బ్రతికించబడితిని. ఈ స్వప్నమును రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు హజ్రత్ అబ్దుల్లాహ్ వినిపించెను. బదులుగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ అబూజాబిర్ దీనినే షహాదత్ (అమరత్వం) అందురు. అమరుడు అల్లాహ్ తఆలా వద్దకు చేరుకొని అక్కడ స్వతంత్రంగా విహరిస్తాడు.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ వర్ఖ బిన్ అయాస్. వీరు అన్సార్ తెగ ఖజ్రజ్‌లోని బనూ లౌజాన్ బిన్ ఘనమ్ శాఖకు చెందిన వారు. హజ్రత్ వర్ఖ బిన్ అయాస్ తమ ఇద్దరు సోదరులు హజ్రత్ రబీ, హజ్రత్ అమ్ర్‌తో కలిసి బదర్ యుద్ధములో పాల్గొను అనుగ్రహము లభించెను. వీరు బదర్ యుద్ధము, ఉహద్ యుద్ధము, ఖందక్ యుద్ధముతో పాటు ఇతర యుద్ధములన్నిటిలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. వీరు యమామ యద్ధములో వీర మరణం పొందిరి. హజ్రత్ అబూబకర్ రజియల్లాహు తఆలా అన్హు ఖిలాఫత్ హయాంలో హిజ్రి 11వ సం॥లో వీరు మృతి చెందిరి.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ ముహ్‌రిజ్ మిన్ నజిల్లహ్. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ముహ్‌రిజ్ మిన్ నజిల్లహ్‌ను హజ్రత్ అమ్మారహ్ బిన్ హజమ్‌నకు సోదరులుగా చేసిరి. వీరు బదర్, ఉహద్, ఖందక్ కుద్ధములలో పాల్గొనిరి. హజ్రత్ అబూబకర్ సిద్దిఖ్ రజియల్లాహు తఆలా అన్హు ఒక

స్వప్నము వలన వీరికి అమరులగు శుభవార్త ఇచ్చి యుండిరి.

హజ్రత్ ముహ్‌రిజ్ అమరత్వ సంఘటన ఇట్లు ప్రస్తావించబడెను. జీ ఖర్ద్ యుద్ధము గురించి హజ్రత్ అయాస్ బిన్ సల్మా ఇట్లు ఉల్లేఖించిరి. నా తండ్రి నాతో ఇట్లు ప్రస్తావించెను. హుదైబియా శాంతి ఒప్పందము తర్వాత మేము మదీనాకు తిరిగి రావడానికి బయలు దేరితిమి. అప్పుడు ఒక చోట మేము బస చేసిన ప్రాంతమునకు బనూ లిహ్‌యాన్ ప్రాంతమునకు మధ్య ఒక పర్వతముండెను. ఈ పర్వతమునెక్కి రాత్రి పూట పరిస్థితులపై నిఘా యుండగల వ్యక్తి కొరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆ చేసిరి. ఆ రాత్రి నేను రెండు మూడు సార్లు ఈ పర్వతమునెక్కితినని హజ్రత్ సల్మా బిన్ అక్వ తెలిపిరి. అనంతరం మేము మదీనా చేరుకొంటిమి. వారింకా ఇట్లు తెలిపిరి. రిబాహ్ ద్వారా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఒంటె, హజ్రత్ తల్హ అశ్వమును పంపిరి. ఉదయం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటెలపై అబ్దుర్రహ్మాన్ ఫిజారి దాడి చేసి, అన్నిటిని కొట్టుకపోయెను. వారి కాపరిని కూడ హతమార్చెను. కథకుడు ఇట్లు తెలిపెను. ఓ రిబాహ్! ఈ అశ్వమును తీసుకొని దీనిని తల్హ బిన్ ఉబైదుల్లాహ్‌కు అందించుము. అన్యారాధకులు వారి పశువులను దోచుకున్నారని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు సమాచారమందించుము. అనంతరం నేను వారిని వెతుక్కుంటూ బయలు దేరితిని. వారిపై బాణములతో దాడి చేయుచుంటిని. అప్పుడు నిందించు పద్యములను కూడ నేను చదువుచుంటిని. انا ابن الاکوع والیوم یوم الرضع నేను అక్వ కుమారుణ్ణి, దుష్టులను శిక్షించు రోజు ఇది. వారిలో నాకు ఎవరు కంటపడినా నేను బాణము విసరగా అది వారి భుజము వరకు చేరుకునేది. వారిట్లనిరి. అల్లాహ్ ప్రమాణముగా! నేను వారిపై బాణములు విసురుచు వారిని గాయ పర్చుచుంటిని. నా వైపు ఎవరైనా అశ్వరోధకుడు వచ్చినచో నేను చెట్టు సాటుకు దాక్కునేవాడిని. ఇలా నేను అతనిపై బాణముతో దాడి చేసి అతణ్ణి గాయపరచేవాడిని. తుదకు ఇరుకైన పర్వత దారి వచ్చినప్పుడు నేను పర్వతమెక్కి, వారిపై నేను రాళ్లు విసరడం మొదలు పెట్టితిని. ఇలా నేను వారిని వెంబడించగా వారు ఒంటెలన్నిటిని వెనక వదిలి పెట్టిరి. నేను వారిపై బాణములు వరుసగా విసురుతంటిని. తుదకు వారు తమ భారమును తగ్గించుకొనుటకు ముప్పై చద్దర్లు, ముప్పై బర్ఛీలు పారవేసిరి. అనగా ఇంతకు ముందే వారు ఒంటెలను విడిచి పెట్టిరి. సులువుగా పరిగెత్తడానికి ఇప్పుడు వారు తమ సామాగ్రిని కూడ పారేయడం మొదలు పెట్టిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అనుచరులు గుర్తు పట్టడానికి వారు పడేసిన వస్తువుపై నేను గుర్తుగా రాయి పెట్టేవాడిని. తుదకు వారొక ఇరుకైన లోయకు చేరుకొనిరి. అక్కడ వారికి బదర్ ఫజారి కుమారుడు కలిసెను. వారు కుర్చొని భోజనం చేయసాగిరి. అప్పుడు నేనొక గుట్ట పైకి ఎక్కితిని. నేను చూస్తున్న ఈ వ్యక్తి ఎవరని ఫిజారి అనెను. ఈ వ్యక్తియే మమ్ములను ఇబ్బందికి గురి చేసెను. అల్లాహ్ ప్రమాణముగా! ఉదయం నుండి ఇతడు మాపై వరుసగా బాణములు విసురుచున్నాడు. ఇతడు మాతో సర్వము లాక్కున్నాడు. మీలో నుండి నలుగురు ఇతని వైపు వెళ్లాలని అతడనెను. హజ్రత్ సల్మా బిన్ అక్వ ఇట్లనిరి. వారిలో నుండి నలుగురు నా వద్దకు వచ్చినప్పుడు నేనెవరో మీకు తెలుసా? అని నేనడిగితిని. నువ్వెవరివి అని వారనిరి. నేను సల్మా బిన్ అక్వను, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి ముఖమునకు గౌరవము ప్రసాదించిన అల్లాహ్ ప్రమాణముగా నేను మీలో ఎవరిని పట్టుకోవాలన్నా పట్టుకోగలను. కాని మీరు నన్ను పట్టుకోలేరంటిని. అప్పుడు ఆ నలుగురు తిరిగి వెళ్లిపోయిరి. నేను నా స్థానములోనే కూర్చుంటిని. చివరికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గుర్రములు వృక్షముల మధ్య నుండి వచ్చుచున్నట్లు నేను చూచితిని. వారిలో నాకు కనిపించిన మొదటి వ్యక్తి అఖ్రమ్ బిన్ అసదీ. నేను అఖ్రమ్ అనగా హజ్రత్ ముహ్‌రిజ్ గుర్రపు ముకుతాడు పట్టుకొట్టిని. అక్కడ కూర్చొని భోజనం చేస్తున్న వ్యక్తులు అక్కడి నుండి పారిపోయిరి. నేను ముహ్‌రిజ్‌తో ఇట్లంటిని. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అనుచరులు వచ్చేంత వరకు నువ్వు వారితో దూరముండుము. లేనిచో వారు నిన్ను హతమార్చుదురు. అతడిట్లనెను. ఓ సల్మా! నీవు అల్లాహ్, ప్రళయ దినమును నమ్ముచున్నచో, స్వర్గము సత్యమని, నరకము సత్యమని నీకు తెలిసినచో నువ్వు నేను అమరుడగుటకు అవరోధము కలిగించకుము. నేను అతణ్ణి విడిచిపెట్టగా అనగా ముహ్‌జిర్, అబ్దుర్రహ్మాన్ పరస్పరం యుద్ధము మొదలు పెట్టిరి. వారు అబ్దుర్రహ్మాన్‌తో పాటు అతని గుర్రమును గాయపర్చిరి. అబ్దుర్రహ్మాన్ తన బర్ఛీతో కొట్టి హజ్రత్ ముహ్‌జిర్‌ను హతమార్చెను. హజ్రత్ అబూఖతాదహ్ అబ్దుర్రహ్మాన్ వెనుక వచ్చి, అతణ్ణి పట్టుకొని, బర్ఛీతో

దాడి చేసి అతణ్ణి హతమార్చెను. హజ్రత్ సల్మా ఇట్లనిరి. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మఖమునకు గౌరవము ప్రసాదించిన అల్లాహ్ ప్రమాణముగా నేను పరుగెత్తి వారిని వెంబడించతిని. సూర్యాస్తమయం కంటే ముందే ఒక లోయలో నేను వారి వద్దకు చేరుకొంటిని. వారు దాహంతో అల్లాడుచుండిరి. వారి వెనుక పరుగెత్తుచున్నట్లు వారు నన్ను చూచితిరి. నేను వారిని అక్కడి నుండి ఒక్క చుక్క నీరు కూడ త్రాగనివ్వలేదు. కనుక వారక్కడి నుండి వెళ్లి మరో లోయ వైపు వేగంగా పరుగెత్తిరి. నేను కూడ పరుగెత్తితిని. వారిలో ఎవరు వెనుక పడిపోయినా అతని భుజములో బాణము వాసిరేవాడిని.

ఏను అక్వ కుమారుణ్ణి, ఈ రోజు దుష్టులను శిక్షించు దినమని నేను అనేవాడిని. ఉదయపు అక్వనేనా? ఉదయం నుండి మమ్ములను వెంబడించుచున్న వ్యక్తివా? అని వారనిరి. అవును అని నేనంటిని. ఓ తన ప్రాణ శత్రువా? ఇతడే ఉదయపు అక్వ. కావున రెండు అశ్వములను ఆ లోయలో విడిచిపెట్టిరి. నేను ఆ రెండింటిని కొట్టుకొంటూ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొంటిని. ఉదయం నేను ఆ దొంగలను పరుగెత్తించిన నీటి గుంట వద్దనే వారు సల్లల్లాహు అలైహి వసల్లం వుండిరి. నేను అన్యారాధకుల నుండి విడిపించుకొన్న ఆ ఒంటెలు, వస్తువులన్నిటిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తీసుకున్నట్లు చూచితిని. నేను వారితో విడిపించుకున్న ఒంటెలలో ఒక ఒంటెను హజ్రత్ బిలాల్ వధించినట్లు కూడ నేను చూచితిని. వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు కాళేయం, భుజపు మాంసమును కాల్చుచుండిరి. నేనిట్లంటిని. ఓ రసూలుల్లాహ్ సైన్యములోని వంద మందిని ఎంచుకునే అనుమతి నాకివ్వండి. ఎందుకనగా నేను వారిని వెంబడించి వారందరిని హతమార్చాలని భావించుచున్నాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గట్టిగా నవ్విరి. అప్పుడు అగ్ని కాంతిలో వారి పవిత్ర దంతములు కనిపించుచుండెను. వారిట్లనిరి. ఓ సల్మా! నీవిలా చేయగలవని నీవు భావించుచున్నావా? అని వారనిరి. అవును మీకు గౌరవము ప్రసాదించిన వాని ప్రమాణముగా! అని నేనంటిని. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ అక్వ కుమారుడా! నీవు వారిపై విజయము సాధించితివి. కావున వారిని వదిలి పెట్టు, వారిని క్షమించు. ఇప్పుడు వారిని వెంబడించి, వారిని హతమార్చడంలో ప్రయోజనమేమిటి? హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శం ఇట్లుండెను. వారికి రక్తపాత ఉద్దేశము లేకుండెను.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ సువైబిత్ బిన్ సాద్. హజ్రత్ సువైబిత్ బనూ అబ్దెదార్ తెగకు చెందినవారు. ఆరంభములోనే ఇస్లాం స్వీకరించిన వారిలో వీరోకరు. చరిత్ర కారులలో అధికులు వీరిని ఎబిసీనియా వైపు ప్రస్థానము చేసినవారిలో పరిగణించిరి. హజ్రత్ సువైబిత్ మదీనాకు కూడ వలస పోయిరి. హజ్రత్ సువైబిత్ బదర్ యుద్ధముతో పాటు ఉహద్ యుద్ధములో కూడ పాల్గొనిరి.

హజ్రత్ ఉమ్మె సల్మా ఇట్లనిరి. హజ్రత్ నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందక ఒక సంవత్సరం ముందే హజ్రత్ అబూబకర్ రజియల్లాహు తఆలా అన్హు సీరియాలోని బస్రా అనే ప్రాంతము వైపు వ్యాపార నిమిత్తం వెళ్లిరి. వారి వెంట నయీమాన్, సువైబిత్ బిన్ హర్మలహ్ కూడ ప్రయాణించిరి. వీరిద్దరు బదర్ యుద్ధములో కూడ పాల్గొనిరి. నయీమాన్ అన్నపానీయాల పనులు చూసుకుండేవారు. సువైబిత్ చాలా గంభీర మనస్కులు. వారు నయీమాన్‌తో ఇట్లనిరి. అన్నపానీయాల బాధ్యత నీదైనందున నాకు ఆహారము వడ్డించుము. హజ్రత్ అబూబకర్ రానంత వరకు నేను అన్నం పెట్టనని వారు సమాధానమిచ్చిరి. నువ్వు నాకు అన్నం పెట్టనిచో నేను కోపం వచ్చేటట్లు చేస్తానని వారనిరి. వీరు ప్రయాణించుచున్నప్పుడు వీరొక జాతి వద్ద నుండి వెళ్లుచుండిరి. మీరు నాతో నా బానిసను కొంటారా? అని వారనిరి. అవునని వారనిరి. అతడు మాట్లాడే బానిస, నేను స్వతంత్రున్ని అని అనునని గుర్తుంచు కోవలెనని సువైబిత్ అనిరి. అతడు మీతో ఇట్లన్నప్పుడు మీరు అతనిని విడిచి పెట్టకూడదు. సరే అని వారు సమాధానమిచ్చిరి. పది ఆడ ఒంటెలకు వారు అతణ్ణి కొనుగోలు చేసిరి. వారు నయీమాన్ వద్దకు వచ్చిరి. వారి మెడలో తాడు వేసిరి. ఈ వ్యక్తి మీతో హాస్యమాడుచున్నాడు. నేను స్వతంత్రున్ని, బానిసను కాదని నయీమాన్ చెప్పిరి. నువ్వు ఇలాగే చెప్తావని వారు మాకు ముందే చెప్పియుండిరని అంటూ వారు అతనిని పట్టుకెళ్లిరి. హజ్రత్ అబూబకర్ రజియల్లాహు తఆలా అన్హు తిరిగి వచ్చినప్పుడు ప్రజలు వారికి జరిగిన ఉదంతం చెప్పిరి.

కావున వారు వారిని వెంబడించి వారి ఒంటెలను వారికి తిరిగిచ్చి నయీమాన్‌ను తిరిగి తీసుకొచ్చిరి. ఇటువంటి హాస్యములు కూడ అనుచరుల మధ్య జరిగేవని హుజూరె అన్వర్ అనిరి. వీరు తిరిగి నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చినప్పుడు ఈ విషయము చెప్పగా ఒక సంవత్సరం వరకు ఈ విషయము పట్ల నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారి అనుచరులు నవ్వుకున్నారని కథకుడు తెలిపెను.

అనుచరుల ఈ ప్రస్తావన తర్వాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం దైవవాణి وسع مكانك గురించి క్లుప్తంగా కొన్ని విషయములు నేను చెప్పదలచితిని. ఈ దైవవాణి వారికి వివిధ సందర్భములలో అందినది. ఈ పని చేయమని అల్లాహ్ తఆలా వారిని ఆదేశించినప్పుడు అందుకు అల్లాహ్ తఆలా తన సహాయ సహాకారాలు అందించునని, వనరులను కూడ అందించునని దీని భావన. తదనంతరం అది పూర్తి అగునని మన అనుభవం.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌రాబె రహిమహుల్లాహు ప్రస్థానము చేసి ఇక్కడికి విచ్చనప్పుడు అల్లాహ్ తఆలా తన అద్భుతమైన విశాల సహాకారమును చూపెను. ఇస్లామాబాద్‌లో 25 ఎరకాల భూమిని కొనుగోలు చేయుటకు జమాఅత్‌ను అనుగ్రహించెను. అనంతరం ఇందులో మరో ఆరు ఎకరాలు కూడ చేరెను. అక్కడ జల్సా కూడ జరిగేది. ఇక్కడ క్రమ బద్ధంగా కేంద్రము ఏర్పాటు చేయాలనే ఉద్దేశము కూడ హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌రాబె రహిమహుల్లాహుకు యుండెను. ప్రతి పనికి అల్లాహ్ తఆలా ఒక ఘడియ విధించియుండును. అల్లాహ్ తఆలా కృపానుసారము ఇప్పుడు ఇస్లామాబాద్‌లో క్రొత్త నిర్మాణములు జరిగినవి. మెరుగైన సౌకర్యములతో కొన్ని కార్యాలయములు నిర్మించబడినవి. మస్జిద్ కూడ నిర్మించబడెను. వర్తమాన ఖలీఫా నివాసము నిర్మించబడెను. జీవిత సమర్పితులు, సేవల కొరకు గృహములు కూడ నిర్మించబడినవి. ఇంకా ఇస్లామాబాద్‌లోని నిర్మాణాలతో పాటు ఫారణ్‌హమ్‌లో కూడ ఒక పెద్ద రెండతస్థుల భవనమును అల్లాహ్ తఆలా జమాఅత్‌నకు ప్రసాదించెను. ఇందులో ప్రెస్ కూడ పని చేయుచున్నది. రెండు మూడు మైళ్ల దూరాన ఈ భవనమున్నది. ఇంకొన్ని కార్యాలయములు కూడ వున్నవి. ఇంకా ఒక పెద్ద భవనమును కొనుగోలు చేసే అనుగ్రహము ఖుద్దాముల్ అహ్మదియ్యకు కలిగెను. ఇంతకు ముందు సభా ప్రాంగణము కొరకు హదీఖతుల్ మహ్దీ కూడ కొనుగోలు చేయుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించెను. అది కూడ సమీపములోనే గలదు. లండన్‌లో యున్న జామిఅ ఇక్కడి నుండి స్థాన చలనమయ్యెను. అతి తక్కువ ధరకే మెరుగైన వాతావరణము, సౌకర్యములతో కూడ ప్రస్తుత స్థలము అల్లాహ్ అందించెను. సుమారు 30 ఎకరాల స్థలమిది. ఈ భూములన్ని ఇస్లామాబాద్ నుండి 10 నుండి 20 నిమిషాల ప్రయాణ దూరములో యున్నవి. ఇస్లామాబాద్ నిర్మాణ ప్రణాళికతో పాటు ఈ స్థలములన్నిటిని కొనుగోలు చేయుటకు ముందస్తుగా ఎలాంటి ప్లానింగ్ చేయలేదు. ఈ స్థలములన్ని ఒకే ప్రాంతములో లభించడం మొదలైనది. కేంద్రముతో పాటు అల్లాహ్ తఆలా ఇతర భవనములను కూడ ప్రసాదించెను. జామిఅ కూడ సమీపములో యుండుట అనివార్యమే. ఈ భవనములన్ని ఒకే ప్రాంతములో లభించుటను అల్లాహ్ తఆలా శుభదాయకము చేయుటకు దుఆ చేయగలరు. వర్తమాన ఖలీఫా నివాస గృహము, కార్యాలయములు కూడ అక్కడే నిర్మించబడినవని నేనింతకు ముందే చెప్పినాను. పెద్ద మస్జిద్ కూడ నిర్మించబడెను. కావున నేను కూడ కొన్ని రోజులలోనే లండన్ నుండి ఇస్లామాబాద్ వెళ్లిపోతాను. అల్లాహ్ తఆలా ఇస్లామాబాద్ నుండి ఇస్లాం పనులను మరింత వేగవంతం చేయుగాక! ఈ ప్రణాళికలను, అక్కడికి మారుటను అల్లాహ్ తఆలా అన్ని విధాలా శుభదాయకము చేయుటకు దుఆ చేయగలరు. ☆ ☆ ☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

..................................................................................

..................................................................................

..................................................................................